


# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఆగస్ట్ 23, 2026 | సంపుటి : 2 | సంచిక : 312 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



# రేవంత్ పర్యటనను కావాలనే అడ్డుకున్నారు!

- సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై ఖర్గే ఆగ్రహం.
- కేంద్రం కావాలనే రేవంత్ పర్యటనను అడ్డుకుందని ఆరోపణ.
- పర్యటనల ప్రధాన ఉద్దేశం పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే అని వ్యాఖ్య.
- విదేశీ పెట్టుబడులతో రాష్ట్రంతో పాటు దేశానికీ ప్రయోజనమని వెల్లడి.
- ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు రాజకీయాలకు అతీతంగా అనుమతులు ఇవ్వాలని సూచన.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తప్పుపట్టారు. పెట్టుబడులను ఆకర్షించడమే ఇటువంటి పర్యటనల ముఖ్య ఉద్దేశమని, వాటికి అనుమతి నిరాకరించడం అన్యాయమేనని మండిపడ్డారు. కేంద్రం కావాలనే రేవంత్ పర్యటనను అడ్డుకుందని ఆరోపించారు."వారు తమకు నచ్చిన వారికి అనుమతి ఇస్తారు. కానీ, తెలంగాణ ముఖ్యమంత్రికి మాత్రం ఇవ్వలేదు. అమెరికా లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన ఎంతోమంది ప్రవాస భారతీయులు ఉన్నారు. ముఖ్యమంత్రులు అక్కడికి వెళ్లి.. తమ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలని, పరిశ్రమలు స్థాపించాలని వారిని ఆహ్వానిస్తుంటారు. అదేవిధంగా.. పెట్టుబడులు పెట్టాలనుకునే వారు కూడా ఇటువంటి పర్యటనల సమయంలో ప్రభుత్వం నుంచి భూకేటాయింపులు, పన్ను రాయితీలను కోరుతుంటారు.అక్కడినుంచి పెట్టుబడులు వస్తే రాష్ట్రానికి, దేశానికే ప్రయోజనం. ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయి. రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వకపోవడం తప్పు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ.. పెట్టుబడులు దేశానికే కదా వస్తాయి" అని మీడియాతో మాట్లాడుతూ ఖర్గే పేర్కొన్నారు.

# భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ!

- భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కిషన్ రెడ్డి డిమాండ్.
- 22ఏ నిషేధిత భూముల పేరుతో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణ.
- ప్రైవేటు భూములను రాత్రికి రాత్రే 22ఏ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ.
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలపై కమిషన్ల ఆరోపణలు.
- భూవివాదాలపై బీజేపీ లీగల్ సెల్ ప్రజలకు అండగా ఉంటుందని వెల్లడి.


2లో..

**హైదరాబాద్:**
రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.
"రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా?

# దౌత్యం అంటే టీ20లే కాదు.. టెస్టులూ ఉంటాయి!

- అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘ ప్రక్రియలు -- జైశంకర్.
- భౌగోళిక రాజకీయ సమస్యలకు సహనం, దీర్ఘకాలిక వ్యూహం అవసరం.
- పశ్చిమాసియా యుద్ధం టీ20 కాదు.. టెస్ట్ సిరీస్‌లా మారింది.
- అనిశ్చిత ప్రపంచంలో 'డి-రిస్కింగ్' కీలకమని సూచన.
- ఎక్కువ భాగస్వాములు, సరఫరా మార్గాలతో రిస్క్ తగ్గించుకోవాలని పిలుపు.

**ఇంటర్నెట్ డెస్క్:**
దౌత్యం, భౌగోళిక రాజకీయాలను ఎల్లప్పుడూ త్వరిత ఫలితాల దృష్టితో అంచనా వేయలేమని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. కొన్ని అంతర్జాతీయ సవాళ్లకు సహనం, దీర్ఘకాలిక నిబద్ధత అవసరమని చెప్పారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రస్తుత దౌత్యనీతి 'టీ20 క్రికెట్'ను పోలి ఉందా? అనే ప్రశ్నకు ఆయన ఈమేరకు స్పందించారు.


2లో


2లో..

# ఆరోగ్యం బాలేకపోతే.. చాట్‌జీపీటీలో వెతికేస్తున్నారు..!

**- రాజ్‌నాథ్‌సింగ్**

**ఇంటర్నెట్ డెస్క్:**
అనారోగ్యానికి గురైతే వైద్యుడి వద్దకు వెళ్లకుండా ఇంటర్నెట్, చాట్‌జీపీటీ లో లక్షణాలను వెతికి.. తమకు ఫలానా వ్యాధి ఉందని నిర్ధారించుకోవద్దని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సూచించారు. అలా చూసుకునేవారి సంఖ్య దేశంలో రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు. శనివారం నోయిడాలో ఆయన మాట్లాడుతూ..




# గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

**హైదరాబాద్:**
నగరంలో ఘోర ప్రమాద ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. దీంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కూలిన భవన శిథిలాలు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ మీద పడిపోయాయి.

2లో



# అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం!

- అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తాం -- రంగనాథ్.
- నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఎవరినీ ఉపేక్షించం.
- నాలాల పక్కన 50 గజాల్లోనే ఏడంతస్తుల భవనాలు.
- కూలిన భవనం ఘటనలో ఇప్పటికే ఇద్దరి మృతి.
- చుట్టుపక్కల అక్రమ భవనాలపై త్వరలోనే చర్యలు.

2లో



# రానున్న ఐదు రోజులు వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక

**హైదరాబాద్:**
రాష్ట్రానికి వాతావరణ శాఖ వర్ష హెచ్చరికలు జారీ చేసింది. ఈ రోజు నుంచి ఈ నెల 26 వరకూ రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దానితో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాలలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపింది.



# విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారు!

- సీఎం రేవంత్ విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేశారంటూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శలు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ.
- రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరని ఆరోపణ.
- 21,126 పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని వ్యాఖ్య.
- ఫీజు బకాయిలపై ఆగస్టు 24, 25న బీజేపీ దీక్షలు.

**హైదరాబాద్:**
రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ సర్కారు విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించిందని బీజేఎల్పీ నేత మహఏశ్వర్‌రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే రీయింబర్స్‌మెంట్ ఇస్తానన్న రేవంత్.. అది మరచి ఎలా దోచుకోవాలో చూస్తున్నారని మండిపడ్డారు. ఫీజు బకాయిలపై ఈనెల 24, 25 తేదీల్లో దీక్షలు చేస్తామని ఏలేటి హెచ్చరించారు. ఇక 22-ఏ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందన్నారు ఏలేటి.

మిగతాద్ది 2 లో



# కాంగ్రెస్ నోటీసుకు చిన్నారెడ్డి సమాధానం

- పార్టీ అధిష్ఠానానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్న చిన్నారెడ్డి.
- 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న నేతల బాధలనే చెప్పానని వివరణ.
- ఏఐసీసీ, టీపీసీసీ కార్యాలయాలను పవిత్ర దేవాలయాలుగా భావిస్తానని వ్యాఖ్య.
- పార్టీ అగ్రనేతలపై తనకు అపార గౌరవం ఉందని స్పష్టం.
- వ్యవహారాన్ని ఇంతటితో ముగించి షోకాజ్ నోటీసు ఉపసంహరించాలని విజ్ఞప్తి

మిగతాద్ది 2 లో




# కొండా సురేఖ సంచలన లేఖ!

- తనను, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపణ.
- ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్.
- విచారణ జరుగుతుండగానే తనపై విమర్శలు చేయడంపై అభ్యంతరం.
- క్రమశిక్షణ కమిటీ నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా? పరిశీలించాలని కోరిన సురేఖ.
- తనపై జరుగుతున్న సామూహిక దాడులపై పార్టీ నాయకత్వం మౌనం వహించడంపై ఆవేదన.

టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. తనను, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు అవమానకరంగా వ్యాఖ్యలు చేయిస్తున్నారని, వారి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కమిటీ ఛైర్మన్ మల్లు రవికి విజ్ఞప్తి చేశారు.
టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ తనకు జారీ చేసిన నోటీసుకు ఇప్పటికే వివరణ సమర్పించినప్పటికీ, తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బహిరంగంగా అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తుండటంపై కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెనుక ఉండి ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్న అసలు వ్యక్తులు ఎవరో నిష్పాక్షికంగా గుర్తించి, వారిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిగతాద్ది 2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 23, 2026

## గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం.. ఇద్దరి మృతి

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రమాదంతో అక్కడున్న వాళ్లంతా భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాలువను ఆనుకుని ఉన్న కేవలం 50 గజాల స్థలంలో ఈ భవనం నిర్మించ తలపెట్టినట్లు తెలుస్తోంది. భవనం కూలిపోవడంతో శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభం అయ్యాయి. ఇటు ఈ భవన నిర్మాణానికి అసలు అనుమతులు ఉన్నాయా? అనేదానిపై అధికారులు స్పందించాల్సి ఉంది. ఈ భవనాన్ని హాస్టల్ కోసం నిర్మిస్తున్నట్లు సమాచారం.

## హైడ్రా రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఎవరినీ వదిలిపెట్టేది లేదని.. అంజయ్యనగర్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చేస్తామంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కూలిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఇక ఎవరిని ఉపేక్షించం. ఈ భవనాలన్నీ నాలాల పక్కన ఉన్నాయి. 50 గజాల్లోనే ఏడేసి అంతస్తులు కట్టారు. నిబంధనలు అతిక్రమించిన భవనాలన్నీ కూలుస్తాం. భవనాలు అన్ని నాలాను ఆనుకునే నిర్మించారు. బిల్డర్ సాజిద్ పరారీలో ఉన్నాడు. 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లకు ఇస్తున్నాడు" అని రంగనాథ్ తెలిపారు.

ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందాడు. బిల్డింగ్ యజమాని అందుబాటులోకి రాలేదు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు ఇచ్చారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తులు బిల్డింగ్ నిర్మాణం జరుగుతుంది. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోంది. చుట్టుపక్కల ఉన్న భవనాలను కూడా పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తాం. హాస్టల్ బిల్డింగులు నిర్మించి రెంట్‌కు ఇస్తుంటాడు సాజిద్.. అతనిపై ఇప్పటికే చాలా ఫిర్యాదులు ఉన్నాయి" అని రంగనాథ్ పేర్కొన్నారు.

## విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారు!

మొదటిపేజీ తరువాయి

(శనివారం, ఆగస్టు 22వ తేదీ) 'ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి' పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి.. మాట్లాడారు. ' విద్యార్థుల ఫీజు బకాయిల గురించి విద్యార్థుల సంతకాల సేకరణ, ఉద్యమాలు చేస్తుంది బీజేపీ. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేడు. పాఠశాలల్లో, యూనివర్సిటీలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే సీఎం విదేశీ పర్యటనలు చేస్తున్నారు.

21 వేల 126 బడులు శిథిలావస్థలో ఉన్నాయి. బంగారం అమ్ముకుని చదువులు చెప్పిస్తుంటే..ప్రభుత్వానికి పట్టడం లేదు. పీసీసీగా నువ్వు మాట్లాడిన మాటలేవి రేవంత్ రెడ్డి..?, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. 24, 25 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్ర కార్యాలయం ముందు రాంచందర్ రావు ఆధ్వర్యంలో దీక్ష చేస్తాం. ప్రజల కోసం ప్రభుత్వం మెడలు వంచుతాం' అని హెచ్చరించారు.

## దౌత్యం అంటే టీ20లే కాదు.. టెస్టులూ ఉంటాయి!

మొదటిపేజీ తరువాయి

"అంతర్జాతీయ సంబంధాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకున్నవి. భౌగోళిక రాజకీయ సమస్యలకు ప్రభుత్వాలు, మీడియా త్వరితగతిన పరిష్కారాలు కోరుకుంటాయి. కానీ వీటి పరిష్కారం సుదీర్ఘకాలంలో రూపుదిద్దుకుంటుంది. అదే సమయంలో టీ20 మాదిరి.. మీడియాకు స్వల్పకాలిక పరిణామాలను అందించాల్సిన అవసరం ఉంది. అయితే, వాస్తవ ప్రపంచంలో టెస్ట్ మ్యాచ్‌లూ ఉంటాయి. వాటి ఫలితాలు తక్కువ సమయంలో తేలిపోయేవి కావు. పశ్చిమాసియా యుద్ధం ఒక టీ20 మ్యాచ్‌లా ఉంటుందని అంతా భావించారు. కానీ అది ఏకంగా టెస్ట్ సిరీస్, అంతకంటే ఎక్కువ కాలం సాగే ప్రక్రియగా మారింది" అని పేర్కొన్నారు.

**భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసు సమస్యలు, మార్కెట్ అంతరాయాలతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల కోసం జైశంకర్ నాలుగు సూత్రాలను సూచించారు.**

- **అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడం వ్యాపార సంస్థలు, ప్రభుత్వాల ప్రాధాన్య అంశంగా ఉండాలని చెప్పారు. 'డి-రిస్కింగ్' తన అతి పెద్ద మంత్రమని పేర్కొన్నారు.**
- **ఎక్కువ మంది భాగస్వాములు, అధిక సంఖ్యలో సరఫరా వనరులపై ఆధారపడాలని సూచించారు. ఎన్ని ఎక్కువ ఆప్షన్లు ఉంటే అంత సురక్షితంగా ఉంటారని తెలిపారు.**
- **ప్రపంచ మార్కెట్లు తరచూ భౌగోళిక రాజకీయాల వల్ల ప్రభావితమవుతాయనే విషయాన్ని అంగీకరించాలన్నారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటివి దీనికి ఉదాహరణలని తెలిపారు.**
- **అంతరాయాలు ఎప్పుడైనా కలగవచ్చని అంచనా వేసి.. ముందుగానే ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వైవిధ్యం పాటించి, పెట్టుబడులకు భద్రత కల్పించుకోవాలని చెప్పారు.**

## ఆరోగ్యం బాలేకపోతే.. చాట్‌జీపీటీలో వెతికేస్తున్నారు..! - రాజ్‌నాథ్‌సింగ్

మొదటిపేజీ తరువాయి

"ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం మంచి పరిణామమే. కానీ ఇంటర్నెట్‌లో కనిపించిన సమాచారంతోనే రోగ నిర్ధారణకు రావడం సరైంది కాదు. స్వల్పంగా ఛాతినొప్పి వచ్చినా.. ఆన్‌లైన్‌లో వెతికి తీవ్రమైన గుండె జబ్బు ఉందని కొందరు భయపడుతున్నారు. అదే నొప్పి.. ఆందోళన, కండరాల సమస్యల వల్ల కూడా రావచ్చు. కొందరు రోగులు వారికి ఉన్న లక్షణాలు చెప్పకుండా.. ఇంటర్నెట్‌లో చదివిన వ్యాధి పేరును వైద్యుడికి చెబుతున్నారు" అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగులు.. స్థానిక భాషలోని పదాలతో లక్షణాలను చెప్పడం కూడా వైద్యులకు సవాలేనని రాజ్‌నాథ్ అన్నారు. ఛాతీలో 'దుక్ దుక్' గా ఉందని ఓ గ్రామీణుడు వైద్యుడికి చెప్పిన ఉదాహరణను ఆయన వివరించారు. వైద్య విద్యలో 'దుక్ దుక్' అనే లక్షణం గురించి ఎక్కడా ఉండదని చమత్కరించారు. యంత్రాలు శరీరంలో ఏం జరుగుతుందో గుర్తించగలవు.. కానీ రోగి మనసులోని భయం, ఆందోళనను అర్థం చేసుకోవడం వైద్యులకే సాధ్యమని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.

## కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీసుకు చిన్నారెడ్డి సమాధానం ఇదే..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ తనకు ఇచ్చిన నోటీసుకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమాధానం ఇచ్చారు. ఆగస్టు 16న చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి వ్యతిరేకంగా తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. "ఏఐసీసీ, టీపీసీసీ కార్యాలయాలను పవిత్ర దేవాలయాలుగా భావించాను. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఖర్గే నాకు దేవుళ్లతో సమానం. అలాంటి వారికి వ్యతిరేకంగా మాట్లాడే ప్రశ్నే లేదు, అలాంటి పరిస్థితి ఉత్పన్నం కాదు.

ఈ రెండేళ్ల 8 నెలల్లో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనుభవిస్తున్న బాధలు చెప్పాను. 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న నాయకుల మనోభావాలను వ్యక్త పరిచాను. ఎవరిపైనా అనుచిత వాఖ్యలు చేయలేదు. నాకు ఆ అలవాటు, అవసరం లేదు. ఈ వ్యవహారాన్ని ఇంతటితో ముగించి ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని చిన్నారెడ్డి చెప్పారు.

## రానున్న ఐదు రోజులు వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, నల్గొండ, సూర్యాపేటలో వేగంగా బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

అదే విధంగా కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఉరుములు, మెరుపులు వచ్చేటప్పుడు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని వాతావరణ శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.

## కొండా సురేఖ సంచలన లేఖ!

మొదటిపేజీ తరువాయి

**అటు విచారణ.. ఇటు విమర్శలు**

పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణ కొనసాగుతున్న సమయంలోనే.. తనపై బహిరంగంగా విమర్శలు చేయడం, రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇవ్వడం, తనపై చర్యలు తీసుకోవాలని మీడియా ముందు డిమాండ్ చేయడం ద్వారా క్రమశిక్షణా కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా అనే అంశాన్ని కూడా కమిటీ పరిశీలించాలని సురేఖ కోరారు.

"పార్టీ క్రమశిక్షణపై నాకు పూర్తి గౌరవం ఉంది. అదే సమయంలో, ఒక సీనియర్ బీసీ మహిళా నాయకురాలైన నాపై తీవ్ర మాటలతో సామూహిక దాడులు జరుగుతున్నప్పుడు పార్టీ నాయకత్వం మౌనం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నా రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు ఇస్తూ, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మీడియా ముందుకు రావడం వెనుక ఉన్న ఉద్దేశాలను కూడా పార్టీ నాయకత్వం పరిశీలించాలి" అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి కట్టుబడి ఉన్న పార్టీ అని, ఆ విలువలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై పార్టీ క్రమశిక్షణా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ కోరారు.

## భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ!

మొదటిపేజీ తరువాయి

ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమీషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమీషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధానం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మెల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది. ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయి" అని కిషన్ రెడ్డి అన్నారు.

## మూసీ నది నీటి ప్రవాహంలో కొట్టుకు వచ్చిన గుర్తుతెలియని మృతదేహం..!



హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ మూసీ నదిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. నది మధ్యలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి, అది పురుషుడిదిగా గుర్తించారు. మృతుడి వివరాలు, మృతికి గల కారణాలపై అంబర్‌పేట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో మూసీ నదిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. శనివారం (ఆగస్టు 22) నది మధ్యలో మృతదేహం కొట్టుకురావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అంబర్‌పేట్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు.

మూసీ నదిలో ప్రవాహం మధ్యలో మృతదేహం ఉండటంతో దాన్ని బయటకు తీసేందుకు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. మృతదేహం ఓ పురుషుడిదిగా పోలీసులు భావిస్తున్నారు. అయితే మృతుడి వయసు, పేరు, చిరునామా తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. మృతుడి వివరాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఆయన ఎక్కడి నుంచి వచ్చారు? మూసీ నదిలోకి ఎలా చేరుకున్నారు? ప్రమాదవశాత్తూ నదిలో పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టామన్నారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు పోలీసులు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మృతికి గల అసలు కారణంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు మూసీ నదిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలానికి చేరుకున్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను గుర్తించి సమాచారం అందించేందుకు కూడా చర్యలు చేపడుతున్నారు.

## రూ. 150 కోట్ల అవినీతి : బార్ కౌన్సిల్ చైర్మన్‌పై సంచలన ఆరోపణలు




తెలంగాణాలోని నల్సార్ లా యూనివర్సిటీ 2026 విద్యార్థులపై చర్యల వివాదంలో భంగపడ్డ బీజేపీ ఎంపీ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (BCI) చైర్మన్ మనన్ కుమార్ మిశ్రాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ న్యాయవాది, బీసీఐ కో-చైర్మన్ వై.ఆర్. సదాశివ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. చైర్మన్ మనన్ మిశ్రానాయకత్వంలో బీసీఏ ప్రతిష్ట, ప్రమాణాలు దిగజారిపోయాయని ఆరోపించారు.

మిశ్రా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయనకు ఒక లేఖ రాయడం కలకలం రేపింది. ఈ సందర్భంగా ట్రస్ట్ పనితీరుపై కూడా రెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. ఆ ట్రస్ట్ నిష్క్రియంగా మారిందని, కౌన్సిల్ నిధులలో సుమారు రూ. 150 కోట్లు కొత్తగా సృష్టించబడిన ట్రస్ట్‌కు మళ్లించారని ఆరోపించడం సంచలనంగా మారింది.

తక్షణమే లేదా కనీసం ఈ లేఖ అందిన 15 రోజుల్లోపు రాజీనామా చేయాలని సదాశివ రెడ్డి తన లేఖలో కోరారు. అలాగే తాను లేవనెత్తిన అంశాలను పరిశీలించడానికి BCI ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత రికార్డులను ముందుగానే సభ్యుల ముందు ఉంచాలని కూడా ఆ లేఖలో కోరారు.

**నిధుల స్పెషల్ ఆడిట్**

బీసీఐ, బీసీఐ ట్రస్ట్ PEARL-First ఖాతాలపై కాగ్ (CAG - Comptroller and Auditor General of India) ప్యానెల్‌లోని స్వతంత్ర సంస్థతో ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ప్రతిపాదించారు. ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నాటి నుండి ఇప్పటివరకు జరిగిన లావాదేవీలపై ఈ ఆడిట్ జరగాలని, ఆ నివేదికను సభ్యులందరికీ అందించడంతో పాటు బహిరంగపరచాలని కూడా యాన డిమాండ్ చేశారు. అలాగే లా కాలేజీలు, యూనివర్సిటీలు లేదా మేనేజ్‌మెంట్‌ల నుండి ఎలాంటి విరాళాలు, ప్రాసెసింగ్ ఫీజులు లేదా చెల్లింపులను బిసిఐ లేదా దానికి అనుబంధ ట్రస్ట్‌లు స్వీకరించకుండా తక్షణమే నిలిపివేయాలన్నారు.

### చైర్మన్‌పై సదాశివ రెడ్డి ప్రధాన ఆరోపణలు

- **బీసీఐలో నియామకాలను ఎటువంటి పారదర్శకమైన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ లేకుండానే చేపట్టారని ఆరోపించారు.**
- **బిసిఐ ట్రస్ట్‌ను నిష్క్రియం చేసి, దాదాపు రూ.150 కోట్ల కౌన్సిల్ నిధులను కొత్తగా ఏర్పాటు చేసిన ట్రస్ట్‌కు మళ్లించినట్లు పేర్కొన్నారు.**
- **అనుమతులు లేదా రెన్యూవల్స్ కోసం వచ్చే లా కాలేజీల నుండి నిరంతరం విరాళాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.**
- **బీసీఏ ఆధ్వర్యంలో నడిచే సంస్థల్లో కీలక పదవులను మనన్ మిశ్రా తన కుటుంబ సభ్యులకు కేటాయించారని విమర్శించారు.**
- **నాల్సార్ లా యూనివర్సిటీ గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్‌పై సరైన ఆధారాలు లేకుండానే బిసిఐ చర్యలు తీసుకుందని ప్రశ్నలు లేవనెత్తారు.**
- **రాష్ట్ర బార్ కౌన్సిళ్లలో గ్రూపులు మరియు వర్గపోరును ప్రోత్సహిస్తున్నారని కౌన్సిల్ నాయకత్వంపై ఆరోపణలు చేశారు.**

## ఎద్దుకు అంతిమ సంస్కారాలు.. బోరున ఏడ్చిన రైతు

అన్నదాతకు కన్నీళ్లు మిగిలిచ్చింది ఓ దుక్కిటెద్దు. ఎద్దు పాముకాటుకు గురై మరణించింది. దీంతో రైతు బోరున విలపిస్తున్నాడు. వరంగల్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. పశువైద్య సిబ్బంది బ్రతికించాలని ప్రయత్నం చేసినా సక్సెస్ కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన ఇతర వివరాలు చూస్తే..



అన్నదాతకు దుక్కిటెద్దే కుడి భుజం.. ఆ ఎద్దుతో అరకకట్టి నాగలిదున్నితేనే నాలుగు మెతుకులు నోటిలోకి పోతాయి. వరంగల్ జిల్లాలో ఓ రైతు వ్యవసాయ క్షేత్రంలో దుక్కిటెద్దు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయింది.. పాముకాటుకు గురైన ఎద్దు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో ఆ రైతు బోరున విలపించాడు..మృతి చెందిన ఎద్దుకు అంతిమ సంస్కారాల నిర్వహించారు. ఈ విషాద సంఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం శివాజీనగర్ గ్రామంలో జరిగింది. సంజీవ్ అనే రైతు తన పొలంలో వ్యవసాయ పనులు నిమగ్నం అయ్యాడు. తన జోడెడ్డులను పొలం వద్దే కట్టేశాడు. అదే సమయంలో తన దుక్కిటేద్దును పాము కాటేసింది. పాము కాటేసి పరుగులు పెడుతున్న దృశ్యాలు గమనించిన ఆ రైతు.. వెంటనే పశువైద్య సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వైద్య సేవలు అందించెలోపే ప్రాణాలు కోల్పోయింది. దుక్కిటేద్దు ప్రాణాలు కోల్పోవడంతో రైతు సంజీవ్ బోరుణ విలపించాడు. మృతిచెందిన ఆ ఎద్దును ఖననంచేసి అంతిమ సంస్కారాలు నిర్వహించారు..

## జూబ్లీహిల్స్ రిచ్‌కిడ్స్ కేసులో బిగ్ అప్‌డేట్.. మీనాకుమారికి కస్టడీలో వెలుగోకి కీలక విషయాలు!

సాధారణంగా పిల్లలకు మంచి మాటలు చెప్పే తల్లులను చూసి ఉంటారు, అలాగే పిల్లలు చెడు దారిలో వెళ్తే వారిని సరిదిద్దే తల్లిదండ్రులను చూసి ఉంటారు. కానీ ఇక్కడో తల్లి మాత్రం తానే పక్కనుండి పిల్లలతో నేరాలు చేయించడం మొదలుపెట్టింది. తమ పిల్లల సహాయంతో బాగా డబ్బున్న వారి పిల్లలను లక్ష్యంగా చేసుకుని డబ్బులు కాజేసేది. ఈ విషయం కాస్త పోలీసుల దృష్టికి వెళ్లడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆమెతో పాటు తన ఇద్దరు కుమారులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జూబ్లీహిల్స్‌లో బాగా డబ్బున్న వ్యక్తుల పిల్లలే లక్ష్యంగా తమ కొడుకులను రంగంలోకి దించి, వారితో సన్నిహితంగా ఉన్న ఫొటోలు తీసుకొని వాటితో బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్న ఓ ముఠాను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో ప్రధాన నిందితురాలైన మీనాకుమారిని రెండు రోజుల కస్టడీకి తీసుకున్న పోలీసులు కీలక విషయాలు రాబట్టారు. కోర్టు ఆదేశాలతో శుక్రవారం ఆమెను ప్రశ్నించిన విమెన్ సేఫ్టీ పోలీసులు.. విచారణలో మైనర్లను ట్రాప్ చేసిన విధానం, బ్లాక్‌మెయిల్ వ్యవహారాలపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. కస్టడీ ముగియడంతో మీనాకుమారిని ఈరోజు సాయంత్రం కోర్టులో హాజరుపరచనున్నారు. సోషల్ మీడియాలో ఫొటోలు పోస్ట్ చేసి సంపన్న కుటుంబాలకు చెందిన మైనర్లను బుట్టలో వేసుకున్నట్లు మీనాకుమారి కుమారులు ఆజాద్, రాజీవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. మైనర్లతో సన్నిహితంగా ఉన్న సమయంలో వారికి తెలియకుండానే ఆజాద్ రహస్యంగా వీడియోలు చిత్రీకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ వీడియోలను తన తల్లి మీనాకుమారికి పంపినట్లు దర్యాప్తులో తేలింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 23, 2026

# చట్టాన్ని బేఖాతరు చేసినందుకు పోలీసు కేసు

# గుండ్లపోచంపల్లి మహేంద్ర వర్మ ఇల్లు కూల్చివేత

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

దాదాపు ఒకటిన్నర నెలలుగా గుండ్ల పోచంపల్లిలో జైత్వాల మహేంద్ర వర్మ అక్రమ ఇంటి నిర్మాణము ఒక ప్రముఖ వార్తగా వినిపిస్తున్నది.

గుండ్లపోచంపల్లిలోని సర్వే నం: 210 లో మెయిన్ రోడ్డుపై మహేంద్ర వర్మ ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ ఇంటి నిర్మాణం చేస్తున్నాడు.

గుండ్లపోచంపల్లి కి చెందిన పలువురు ఈ అక్రమ నిర్మాణం పైన మేడ్చల్ లోని జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదులు చేశారు.

గుండ్లపోచంపల్లికి చెందిన జి. శ్రీనాథ్ అనే వ్యక్తి తగిన సమాచారం తో జిహెచ్ఎంసి అధికారులకు మహేంద్ర వర్మ అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేశాడు.

ఈ ఫిర్యాదు ఆధారంగా స్థల పరిశీలన చేసిన అధికారులు ఇట్టి అక్రమ కమర్షియల్ ఇంటి నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించుకున్నారు.

తరువాత మేడ్చల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయము నుండి తేదీ: 30 జూలై 2026 రోజున మహేంద్ర వర్మ కు షోకాజ్ నోటీస్ జారీ చేసా రు. ఆగస్ట్ 13 వ తేదీలోగా తగిన సాక్ష్యాధారాలు సమర్పించవలసిందిగా ఆ నోటీసులో కోరారు.

కానీ, కనీస బాధ్యత లేకుండా,మహేంద్ర వర్మ జిహెచ్ఎంసి నోటీసు కు ఎలాంటి జవాబు ఇవ్వలేదు, ఈ నోటీసును బేఖాతరు చేసి అధికారులను కలువలేదు. కనీసం తన నిర్మాణానికి సంబంధించి అధికారులకు ఎలాంటి రుజువులు, వివరణ కూడా సమర్పించలేదు.

**దీని తర్వాత, జిహెచ్ఎంసి అధికారులు 18**





**ఆగస్ట్ 2026 రోజున నిర్మాణాన్ని ఆపి వేస్తూ మహేంద్ర వర్మ ఇంటి ముందర నో ఎంట్రీ టేప్ కట్టారు.**

- సర్వేనెంబర్ 210 లో మహేంద్ర వర్మ కడుతున్న ఇల్లు ఒక అక్రమ నిర్మాణమని జి.హెచ్.ఎం.సి యాక్ట్ 1995, సెక్షన్ 461 (A) ప్రకారం నిర్మాణాన్ని సీజ్ చేస్తూ ఆ స్థలాల్లో ఫ్లెక్స్ వేలాడదీశారు.

మొత్తం సమాచారాన్ని మహేంద్ర వర్మకు తెలుపుతూ నోటీసు ఇచ్చారు. మరియు అట్టి నోటీసును ప్రజలకు తెలియజేయడానికి అతను కడుతున్న అక్రమ ఇంటి పిల్లర్ కు అతికించారు.

**అధికారులు ఈ సీజర్ ప్రక్రియను పూర్తి చేసి వెళ్లిపోగానే మహేంద్ర వర్మ ఫ్లెక్స్ ను, ఆ నిర్మాణపు పిల్లర్ పైన అంటించిన సీల్ నోటీసును తొలగించాడు.అంతేకాకుండా, ఆ స్థలంలోకి ప్రవేశించకూడదంటూ అధికారులు అడ్డంగా కట్టిన నో ఎంట్రీ టేప్ ను చించి వేసి మళ్లీ పనులు ప్రారంభించాడు.**

ప్రభుత్వ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తున్న మహేంద్ర వర్మను ప్రత్యక్షంగా




హెచ్చరించినప్పటికీ, అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యకరంగా పనులు కొనసాగించాడు.

- షోకాజ్ నోటీస్, సీల్ నోటీస్ ఇచ్చినప్పటికీ అధికారుల ఆదేశాలను ధిక్కరిస్తూ వచ్చిన మహేంద్ర వర్మ పై జిహెచ్ఎంసి అధికారులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో తేదీ: 21 ఆగస్టు 2026 రోజున ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదు అందుకున్న పోలీసులు విషయాన్ని కూలంకషంగా విచారించి అన్ని రకాల సాక్ష్యాధారాలతో మహేంద్ర వర్మపై క్రిమినల్ కేసుతో FIR రిజిస్టర్ చేశారు.**

మహేంద్ర వర్మపై కేసు రిజిస్టర్ అయిన తరువాత నిన్న తేదీ: 22 ఆగస్టు 2026 శనివారం రోజున జిహెచ్ఎంసి అధికారులు పోలీసు ప్రొటెక్షన్ తో పాటు మహేంద్ర వర్మ అక్రమ ఇంటి నిర్మాణానికి చేరుకున్నారు.

- పోలీసులు మహేంద్ర వర్మ కు సంబంధించిన అన్ని కాగితాలు పరిశీలించి, ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఇంటిని సీల్ చేశారు. తదనంతరం పోలీసులు స్థానికుల సంతకాలతో పంచనామా చేశారు.

**తదనంతరం మేడ్చల్ సర్కిల్ కార్యాలయానికి చెందిన జిహెచ్ఎంసి అధికారులు మహేంద్ర వర్మ అక్రమంగా నిర్మిస్తున్న కమర్షియల్ నిర్మాణాన్ని జెసిబి లతో కూలగొట్టారు.**



జిహెచ్ఎంసి అధికారులు పోలీసులు కలిసి నిన్న అనగా తేదీ: 22 ఆగస్టు 2026 రోజున గుండ్లపోచంపల్లిలో జరిపిన జైత్వాల మహేంద్ర వర్మ ఇంటి నిర్మాణం కూల్చివేత ఒక సంచలనాన్ని రేపింది.

- స్థలం సొంతం అయినప్పటికీ స్థానిక పాలక వ్యవస్థల ద్వారా తగిన అనుమతులు తీసుకుని మాత్రమే ఇల్లు నిర్మాణం చేయాలి.

ప్రజలు నిర్మించుకునే ప్రతి ఇంటికి కావాల్సిన రోడ్డు, డ్రైనేజీ, నీటి సరఫరా లాంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలక వ్యవస్థలది.

బాధ్యత లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వ్యవహరిస్తే స్థానిక పాలన కొనసాగడం కష్టం.

ప్రజా రవాణా వ్యవస్థతోపాటు ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పట్టణ ప్రణాళికలను బేఖాతరు చేసే మహేంద్ర వర్మ లాంటి వ్యక్తుల వల్ల సమాజంలో విచ్చలవిడితనం పెరిగిపోతుంది.

నిన్న గుండ్లపోచంపల్లిలో మహేంద్ర వర్మ ఇల్లు కూలుస్తున్న సమయంలో ప్రజలందరూ ఇదే విషయాన్ని చర్చించుకోవడం కనిపించింది.

**గుండ్ల పోచంపల్లి లో లిటిగేషన్ లు సృష్టించి ఉదర పోషణ చేసుకునే వారికి పోలీసు అధికారుల, జిహెచ్ఎంసి అధికారుల చర్యలు ఒక హెచ్చరికగా మారింది.**

మాటతో మర్యాదతో గతంలో ఎన్నో రకాల భూముల క్రయవిక్రయాలు జరిగేవి. ఇప్పుడు అయిన దానికి కాని దానికి కోర్టు కేసులతో వివాదాలు సృష్టించడం మహేంద్ర వర్మ లాంటి వ్యక్తులకు ఒక వృత్తిగా మారిందని శ్రీనాథ్ మీడియాకు తెలియజేశారు.

న్యాయంగా, చట్టబద్ధంగా భూములు కొని ఒక ఇల్లు నిర్మించుకొని సుఖంగా బతకాలనుకునే వారి పాలిట మహేంద్ర వర్మ లాంటివారు విలన్లుగా మారారని,తమ స్వలాభం కొరకు అడ్డదారులు తొక్కే మహేంద్ర వర్మ లాంటి వారికి నిన్నటి ఇంటి కూల్చివేత ఒక హెచ్చరిక లాంటిదని జి. శ్రీనాథ్ కరపత్రం తో అన్నాడు.

**మహేంద్ర వర్మ భూమి బాగోతాలన్నీ ఒక్కటొకటిగా బయటపడుతున్నాయి. మహేంద్ర వర్మ గతంలో ఎలాంటి అనుమతులు లేని అక్రమ లే అవుట్ తో అమ్మిన భూముల వివరాలు కూడా బయట పడుతున్నాయి. అతడు, అతని కుటుంబ సభ్యులు కలిసి స్థలాలు ఆక్రమించి కాంపౌండ్లు నిర్మించిన విషయాలు కూడా సాక్ష్యాలతో సహా బయట పడుతున్నాయి. మహేంద్ర వర్మ తను ఉంటున్న ఇల్లు కూడా ఒకరికి అమ్మి రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసిన విషయం కూడా ఇటీవల వెలుగు చూసింది.**

- ఈ విషయలే కాకుండా మహేంద్ర వర్మ అక్రమ వ్యవహారాలన్నీ ఒక్కటి ఒక్కటిగా బయటపడుతున్నాయి. అతని బాధితులు తగిన సాక్ష్యధారాలతో చట్టబద్ధ చర్యలకు ఉపక్రమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహేంద్ర వర్మ అక్రమాలపై స్థానిక కోర్టులలో హైకోర్టులో కేసులు వేసిన తాను ఇక పైన అతని అన్ని అక్రమాలను చట్టబద్ధంగా బయట పెడతారని శ్రీనాథ్ అంటున్నాడు.

## ఘనంగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి వేడుకలు

- మహిళా విద్యాభివృద్ధికి ఆయన ఆశయాలే స్ఫూర్తి: గుత్తా సుఖేందర్ రెడ్డి

కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 22

హైదరాబాద్ తొలి హిందూ కోత్వాల్, ప్రముఖ సంఘ సంస్కర్త, విద్యావేత్త రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి వేడుకలను ఆర్‌బీవీఆర్ఆర్ మహిళా కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి మహిళా విద్యాభివృద్ధి, సామాజిక సంస్కరణలు, సమాజ సేవలో చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఆరోగ్యకర జీవన విధానం, సామాజిక బాధ్యతతో ఎదిగి సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. అచ్యుతా దేవి మాట్లాడుతూ, మహిళా సాధికారతకు



రాజా బహదూర్ ఆశయాలు నేటికీ మార్గదర్శకమని అన్నారు. ఆయన కలలుగన్న సమాన విద్యా అవకాశాలను సాకారం చేయడంలో కళాశాల కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఐదో న్యాక్ అక్రిడిటేషన్ చక్రంలో 'ఏ' గ్రేడ్ సాధించడం కళాశాల నాణ్యమైన విద్యకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డిని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె. అచ్యుతా దేవి, వైస్ ప్రిన్సిపాల్ కె. సింధూరి, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, హెచ్ఎంవీఎస్ సెక్రటరీ ప్రొఫెసర్ కె. ముత్యంరెడ్డి ఘనంగా



సత్కరించారు.

జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, చర్చా వేదిక, పుస్తక సమీక్ష, ఫోటోగ్రఫీ, ఎక్స్టెంపోర్ స్పీకింగ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. స్టూడెంట్ అడ్వైజరీ కమిటీ కన్వీనర్ డా. డబ్ల్యూ. శారద, కో-కన్వీనర్ డా. ఎం. పల్లవి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిశాయి.

## ఎంజీఎం సమీపంలో ప్రత్యక్షమైన నెమలి..జూ పార్క్‌కు అప్పగింత

కరపత్రం ప్రతినిది వరంగల్,ఆగస్టు 21



వరంగల్: ఎంజీఎం ఆసుపత్రి సమీపంలో పండ్ల వ్యాపారం నిర్వహిస్తున్న పుట్ట గణేష్‌కు శనివారం సాయంత్రం జాతీయ పక్షి నెమలి కనిపించింది.సుమారు 6.30 గంటల సమయంలో తన దుకాణం వద్దకు వచ్చిన నెమలిని గమనించిన గణేష్ దానిని పట్టుకొని సమీపంలోని మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాడు.మట్టెవాడ సీఐ ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ సుధీర్ కుమార్ నెమలిని స్వాధీనం చేసుకుని కాకతీయ జూ పార్క్ అధికారులకు అప్పగించారు.దీంతో నెమలిని సురక్షితంగా జూ పార్క్‌కు తరలించారు.నెమలిని పోలీసులకు అప్పగించిన గణేష్‌ను పలువురు అభినందించారు.

## శ్రావణ శనివారం భక్తాంజనేయ స్వామికి ఘనంగా సహస్ర నాగవల్లి దళ అర్చన

కరపత్రం ప్రతినిది జమ్మికుంట: ఆగస్టు 22

శ్రావణ మాస శనివారం సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో స్వామివారికి సహస్ర నాగవల్లి దళ (తమలపాకులు) అర్చన నిర్వహించారు.ఆలయ అర్చకులు రామచందర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టారు. భక్తులు సమర్పించిన వేలాది నాగవల్లి దళాలతో స్వామివారిని అత్యంత ఆకర్షణీయంగా అలంకరించారు. శ్రావణ శనివారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ప్రత్యేక అర్చనలో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## సన్న బియ్యం -- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పేదల సంక్షేమానికి కొత్త దిశ

- దేశంలోనే తొలిసారిగా డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్న తెలంగాణ -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- కేంద్రానికీ పేదలపై చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ

కరపత్రం ప్రతినిది స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 22

పేదల సంక్షేమాన్ని మానవీయ కోణంలో అమలు చేస్తున్న అత్యంత గొప్ప కార్యక్రమం ఉచిత సన్న బియ్యం పంపిణీ అని, దేశంలోనే తొలిసారిగా డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పేద ప్రజల పట్ల నిజమైన చిత్తశుద్ధి కేంద్ర ప్రభుత్వానికి ఉంటే దేశవ్యాప్తంగా కూడా సన్న బియ్యం పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో, ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్‌లో వేలేరు, ధర్మసాగర్ మండలాలకు సంబంధించిన కొత్త డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అత్యున్నత భద్రతా ప్రమాణాలతో రూపొందించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన ఓ సంఘటనను తనకు ఆపాదిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య




ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. కొంతమంది యూట్యూబ్ ఛానళ్లకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వంపై, కాంగ్రెస్ నాయకులపై ఆధారరహిత కథనాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి రాజకీయాలు సమంజసం కాదని హితవు పలికారు.

తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క రూపాయి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేసిన కడియం శ్రీహరి, నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమమే తన రాజకీయ లక్ష్యమని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఏడాదికి రూ.13,800 కోట్ల వ్యయంతో కోటి ఆరు లక్షల రేషన్ కార్డుల ద్వారా మూడు కోట్ల పది లక్షల మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా సన్న బియ్యంతో పాటు అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని చెప్పారు. ఈ పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో ముద్రించాలని బీజేపీ నాయకులు చేస్తున్న డిమాండ్‌ను ప్రస్తావిస్తూ, కేంద్రం దొడ్డు బియ్యం ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల వ్యయంతో సన్న బియ్యం అందిస్తున్న కార్యక్రమానికి ప్రధాని ఫొటో ఎలా ఉంటుందని ప్రశ్నించారు. పేదల సంక్షేమంపై కేంద్రానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పెద్ద వ్యాపారవేత్తలకు వేల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసే కేంద్రం, పేదల ఆకలి తీర్చడంలో మాత్రం విఫలమైందని విమర్శించారు.

వేలేరు మండల అభివృద్ధిపై కూడా ఎమ్మెల్యే కీలక ప్రకటనలు చేశారు. మల్లన్నగండి రిజర్వాయర్ నుంచి సాగునీరు అందించేందుకు లిఫ్ట్-1 పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే గోదావరి జలాలను వేలేరుకు తీసుకొస్తామని చెప్పారు. కొత్త మండలంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ.2.25 కోట్లు ఇప్పటికే మంజూరయ్యాయని, ఎంపీడీవో కార్యాలయానికి మరో రూ.2 కోట్లు త్వరలో మంజూరు కానున్నాయని వెల్లడించారు. నెల రోజుల్లోపు మండల కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

వేలేరు--కొమ్ముగుట్ట రహదారి అభివృద్ధికి పంచాయతీరాజ్ హ్యామ్ పథకం కింద రూ.14 కోట్లు మంజూరయ్యాయని, పనులను త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అసంపూర్తి ప్రధాన రహదారిని కూడా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. సాగునీరు, మండల కార్యాలయాలు, రహదారుల అభివృద్ధి వంటి హామీలను అమలు చేయలేకపోతే మళ్లీ కాంగ్రెస్‌కు ఓటు అడగనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వేలేరు, ధర్మసాగర్ మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కాంగ్రెస్ నాయకులు, రేషన్ డీలర్లు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా

కరపత్రం ప్రతినిధి, కరీంనగర్: ఆగస్టు 22

మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు కరీంనగర్ పట్టణంలో అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని గీతాభవన్ చౌరస్తాలో చిరంజీవి అభిమాన సంఘం సీనియర్ నాయకులు ఆది మల్లేశం పటేల్, మిడిదొడ్డి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గీతాభవన్ సర్కిల్‌లో భారీ కేక్‌ను కట్ చేసి చిరంజీవి అభిమానులు తమ అభిమాన నటుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.

# ఎన్ఐటీ వరంగల్‌లో 68వ బ్యాచ్‌కు ఘన స్వాగతం

■ కలలు కనండి.. నిరంతరం నేర్చుకోండి.. దేశానికి సేవ చేయండి: డైరెక్టర్ ప్రొ. బిద్యాధర్ సుబుధి





**కరపత్రం ప్రతినిది బ్యూరో, ఆగస్టు 22**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్‌లో 68వ బ్యాచ్ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శనివారం ఘన స్వాగతం పలికారు. నూతన విద్యార్థుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొ. బిద్యాధర్ సుబుధి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. విద్య అనేది కేవలం సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలకే పరిమితం కాదని, జీవితాన్ని తీర్చిదిద్దే విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సహ విద్యార్థులతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలని, ఆవిష్కరణలు, పరిశోధనలు, అంతర్‌శాఖా అభ్యాసంలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. కెనడా, జర్మనీ, అమెరికా, థాయ్‌లాండ్ తదితర దేశాల ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఎన్ఐటీ వరంగల్‌కు ఉన్న అంతర్జాతీయ భాగస్వామ్యాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

**■ విద్యార్థులకు ఐదు కీలక సందేశాలు**

తన ప్రసంగంలో ప్రొ. బిద్యాధర్ సుబుధి విద్యార్థులకు ఐదు ముఖ్యమైన సూచనలు చేశారు. కలలు కనాలని, బలమైన ప్రాథమిక అంశాలపై పట్టు సాధించాలని, నిరంతరం నేర్చుకోవాలనే జిజ్ఞాసను పెంపొందించుకోవాలని, ఇతరుల పట్ల గౌరవం, కరుణతో వ్యవహరించాలని, దేశానికి, సమాజానికి సేవ చేయాలనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, కొత్త వాతావరణం, హాస్టల్ జీవితం, విద్యా ఒత్తిడికి అలవాటు పడే దశలో పిల్లలతో నిరంతరం మాట్లాడాలని సూచించారు.

**■ విద్యార్థుల కోసం ఆధునిక క్యాంపస్ అభివృద్ధి**

ఎన్ఐటీ వరంగల్‌లో విస్తృత స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని డైరెక్టర్ తెలిపారు. 608 మంది సామర్థ్యం గల మహిళా హాస్టల్, కొత్త క్యాంటీన్, హాస్టళ్ల పునరుద్ధరణ, ఫుడ్ కోర్టు అభివృద్ధి వంటి పలు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ పనుల కారణంగా తాత్కాలిక అసౌకర్యం కలిగినా విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

**■ విద్యా విధానాలు, క్యాంపస్ జీవితంపై అవగాహన**

ఓరియంటేషన్ కార్యక్రమంలో డీన్ (అకడమిక్) ప్రొ. వెంకయ్య చౌదరి విద్యా విధానాలు, డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) ప్రొ. కె. కిరణ్ కుమార్ విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, ప్రొ. వి. వాసు విద్యార్థి క్లబ్‌లు, ప్రొ. పి. హరి ప్రసాద్ రెడ్డి హాస్టల్ సదుపాయాలు, ప్రొ. పి.వి. సురేష్ కెరీర్ అవకాశాలు, ప్రొ. జి. శివ కుమార్ పరీక్షల విధానం, డా. జి. రాధా రుక్మిణి వైద్య సేవలపై విద్యార్థులకు సమగ్ర వివరాలు అందించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించి విద్యా, హాస్టల్, క్యాంపస్‌కు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం చివర్లో అసోసియేట్ డీన్ ప్రొ. ఆర్. అరోకియా కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

**■ విభాగాల సందర్శన -- పరిశోధన అవకాశాలపై అవగాహన**

మధ్యాహ్నం విద్యార్థులు తమ తమ విభాగాలను సందర్శించగా, విభాగాధిపతులు, అధ్యాపకులు వారికి స్వాగతం పలికారు. విద్యా కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు, ఆవిష్కరణలు, కెరీర్ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

**■ నేడు పీజీ విద్యార్థులకు ఓరియంటేషన్**

పీజీ విద్యార్థుల కోసం ఆదివారం ఉదయం ఇన్‌స్టిట్యూట్ ఆడిటోరియంలో ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం వారు తమ తమ విభాగాలను సందర్శించి విద్యా, పరిశోధన, కెరీర్ అవకాశాలపై అధ్యాపకుల నుంచి మార్గనిర్దేశం పొందనున్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి: ఎంపీ రవిచంద్ర







■ ముంబైలో పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన యాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర

**కరపత్రం ప్రతినిది బ్యూరో, ఆగస్టు 22**

పెట్రోల్, డీజిల్, సహజవాయువు వినియోగదారులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన సత్వర సేవలు అందేలా అన్ని స్థాయిల్లో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి, వేగవంతంగా పరిష్కారం చూపడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.

పెట్రోలియం మరియు సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన యాత్రలో భాగంగా రెండో రోజు శనివారం ముంబైలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. సంఘం చైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెట్రోలియం, సహజవాయువు రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా సతాట్ (సాటూ) పథకం కింద ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ప్రోత్సాహం కోసం చేపడుతున్న కార్యక్రమాలను పెట్రోలియం, సహజవాయువు, ఆర్థిక శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులతో సమీక్షించారు. అలాగే కంప్రెస్డ్ బయో గ్యాస్ (జదీ+) ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన రుణ సౌకర్యాలపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

అదే విధంగా పెట్రోలియం, సహజవాయువు రంగంలో ప్రైవేట్ సంస్థల పాత్ర, పెట్టుబడులు, సేవల విస్తరణ, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ లిమిటెడ్, హెచ్ఎంఇఎల్, ఆర్ఐఎల్–బీపీ, జియో–బీపీ, వేదాంత, నయారా, అదానీ టోటల్, షెల్ సంస్థల ప్రతినిధులతో స్థాయీ సంఘం సభ్యులు సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, దేశంలో ఇంధన రంగం మరింత ప్రజా ప్రయోజనకరంగా, పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా స్పందించడం, నాణ్యమైన సేవలు అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

# ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల బంద్‌కు తెలంగాణ రక్షణ సేన సంపూర్ణ మద్దతు

■ లాస్ట్ మైల్ కనెక్టివిటీ సేవలను ఆటోడ్రైవర్లతోనే నిర్వహించాలి

■ కాంగ్రెస్ హామీ మేరకు ఆటోడ్రైవర్లకు ఏటా రూ.12 వేల సాయం అందించాలి

■ కామారెడ్డి జీజీహెచ్‌లో ఘటనపై సమగ్ర విచారణ జరపాలి




**కరపత్రం ప్రతినిది బ్యూరో, ఆగస్టు 22**

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్లు ఈ నెల 24 నుంచి చేపట్టనున్న బంద్‌కు తెలంగాణ రక్షణ సేన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్టీయూ)తో పాటు పలు ఆటో యూనియన్ల నాయకులతో కలిసి టిఆర్ఎస్ చీఫ్ కవిత బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ చీఫ్ కవిత మాట్లాడుతూ.. ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలను అందించి లాస్ట్ మైల్ కనెక్టివిటీ సర్వీసును ప్రారంభించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఆటోడ్రైవర్లకే లాస్ట్ మైల్ కనెక్టివిటీ సేవలను నిర్వహించే అవకాశం కల్పించాలని కోరారు. ఆటో, క్యాబ్, వ్యాన్, ఇతర రవాణా కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు అనుగుణంగా రవాణా చార్జీలను పెంచాలని అన్నారు. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్రైవేట్ సంస్థలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం స్వయంగా ప్రత్యేక యాప్‌ను రూపొందించి డ్రైవర్లకు, ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని కవిత డిమాండ్ చేశారు. డ్రైవర్ల జీవనోపాధిని దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం పునఃపరిశీలించి, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

**■ కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతిపై కవిత ఆవేదన**

కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో శిశువు మృతి చెందిన ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి జీజీహెచ్‌లో చోటుచేసుకున్న శిశువు మృతి ఘటనపై కవిత ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రసవం కోసం ఆస్పత్రిలో చేరిన ఎక్కపల్లి తండాకు చెందిన గర్భిణికి సకాలంలో వైద్యం, ప్రసవ సేవలు అందించక పోవడం వల్లే శిశువు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది నిర్లక్ష్యం, వైద్య సేవల్లో లోపాల కారణంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కవిత కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, శిశువును కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

# సంరక్ష ఆసుపత్రి వద్ద మృతురాలి కుటుంబ సభ్యుల ఆందోళన

■ వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని ఆరోపణలు.. అధికారుల విచారణకు డిమాండ్



**కరపత్రం ప్రతినిది వరంగల్, ఆగస్టు 22**

నగరంలోని సంరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ బాలింత మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతురాలి భర్త రిజ్వానుద్దీన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అస్రా బతూన్ గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. చికిత్స సమయంలో వైద్యుల నిర్లక్ష్యం చోటుచేసుకుందని, మత్తుమందు అధిక మోతాదులో ఇవ్వడం వల్లే ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందిందని వారు ఆరోపించారు. చికిత్స కోసం ఇప్పటికే సుమారు రూ.2.50 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద నిరసన చేపట్టారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో కొందరు ఆసుపత్రిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. సంబంధిత ఆసుపత్రిపై తగిన చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. అయితే, వైద్యుల నిర్లక్ష్యంపై బాధిత కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలపై సంరక్ష ఆసుపత్రి యాజమాన్యం లేదా సంబంధిత వైద్యుల అధికారిక స్పందన అందాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన వాస్తవాలు అధికారుల విచారణ అనంతరం స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# పిపపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ కు మళ్లీ తాళం

■ హాస్టల్ మూసివేతతో విద్యార్థులకు ఇబ్బందులు

**పెద్ద అడిశర్లపల్లి, ఆగస్టు 22 కరపత్రం ప్రతినిది**

రెండు రోజుల క్రితం పునఃప్రారంభం అయిన పి ఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్ మళ్ళీ మూతపడ్డది. మళ్ళీ మూసివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్టల్ సౌకర్యం లేక దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. హాస్టల్ నిర్వహణ అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు హాస్టల్ సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు హాస్టల్లో తరచు మూసివేయడం వల్ల విద్యార్థులు చదువుపై కూడా ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ హాస్టల్ మూత పడడానికి మండల విద్యాధికారి అలసత్వం కారణంగా ఇలా జరిగిందని విద్యార్థుల తల్లి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# లిపి లేని 103 కళారూపాల కళాకారులను ఆదుకోవాలి

■ ఓరుగల్లు వీరత్వానికీ జానపద కళలకు పురిటిగడ్డ

■ జానపద కళలు మన జాతి సంస్కృతికి జీవనాడి: ఈగ మల్లేశం

■ ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షుడు ఈగ మల్లేశం





**కరపత్రం ప్రతినిది హన్మకొండ, ఆగస్టు 22**

తెలంగాణలో లిపి లేని 103 రకాల కళారూపాలకు చెందిన కళాకారులు నేటికీ తమ కళలపైనే ఆధారపడి జీవిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారిని ఆదుకోవాలని ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షుడు ఈగ మల్లేశం డిమాండ్ చేశారు. హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ (వరంగల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఓరుగల్లు జానపదాల స్వరాల ఝల్లు.. కాకతీయ సకల కళల జాతర' ఉత్సవాలను శనివారం ఈగ మల్లేశం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లు వీరత్వానికి, జానపద కళలకు పురిటిగడ్డ అని, కాకతీయుల కళా వైభవానికి పుట్టినిల్లు అని అన్నారు. జానపదాలు, కాకతీయ కళలు మన చరిత్ర, సంస్కృతి, జాతి సంపదకు ప్రతీకలని పేర్కొన్నారు. అంతరించి పోతున్న జానపద కళారూపాలను కాపాడటంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కళాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి ఉత్సవాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత చెడు సావాసాలకు దూరంగా ఉండేందుకు కళలు, సంస్కృతి, చరిత్ర, ఇతిహాసాలు దోహదపడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన పురాతన కళలు, చరిత్ర, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేసి ఆర్థిక భద్రత కల్పించాలని ఈగ మల్లేశం కోరారు. జడల శివ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జనగాం రాము వ్యాఖ్యాతగా వ్యవహరించారు. డా. హరిప్రియా హరినాథ్, శంకర్ సారంగపాణి శిష్యులు, గాయకులు శ్యామ్, ప్రసాద్, సురేందర్, ఇమ్మానుయేల్, మున్నా, తోట రవి, రంగనాథ్, చంద్రశేఖర్, బుజంగారావు, శిభ, చి.రోజారాణి, బిక్షపతి, శ్రీకాంత్, మురళీమధు, కాజీపేట ప్రభాకర్, చిరంజీవి, ప్రవీణ్, మామిండ్ల లక్ష్మణ్, కరిముల సంపత్‌రావు, సంపత్ యాదవ్, రవీందర్‌రెడ్డి, జూలూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన జానపద, ఒగ్గు, చిందు, యక్షగానం, భగవతం, శాస్త్రీయ కళాకారులు తమ కళా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.